


## ప్రధాని మోడీ సభ సక్సెస్

హైదరాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ నిధులతో వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్ర మాల శంకుస్థాపనకు శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు భారత ప్రధానీ నరేంద్ర మోడి బహిరంగ సభకు లక్షలాది మంది బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మండుటెండలను లెక్క చేయకుండా బిజెపి జెండాలు చేతబూని సభకు తరలివచ్చారు. బహిరంగ సభకు వచ్చిన కార్యకర్తలకు, నాయకులకు అధికారులకు, పోలీసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరేడ్ మైదానంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని బారీ టెంట్లను ఏర్పాటు చేయడంతో పాటు అడుగడుగున ఎయిర్‌కూలర్లు, ఫ్యాన్లను ఏర్పాటు చేశారు. అదే విధంగా విధంగా సభకు వచ్చిన ప్రజల దాహార్థిని తీర్చేం దుకు మంచినీరు, బటర్ మిల్క్ ఏర్పాటు చేశారు. అదే విధంగా క్రీడా మైదానంలో అంబులెన్స్‌లు, అగ్నిమాపక దళాలు, వైద్య శిబిరాలు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో సభకు విచ్చేసిన ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.





# హైదరాబాద్ వార్త

## నేడు ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్

### నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఉప్పల్ స్టేడియంలో ఆదివారం ఐపీఎల్ మ్యాచ్ జరగనుంది. ఐపీఎల్ 16 సీజన్‌లతో ఉప్పల్ స్టేడియంలో మొత్తం ఏడు ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఒక మ్యాచ్ జరిగింది. రెండో మ్యాచ్ ఆదివారం జరగనున్న నేపథ్యంలో ఆదివారం నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ దృష్ట్యా, ఉప్పల్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు, వాహనాల మళ్లింపు ఉంటాయని రాచకొండ పోలీసులు తెలిపారు. ఉప్పల్ స్టేడియానికి వచ్చే నాలుగు ప్రధాన మార్గాల్లో వాహనాలను అనుమతిస్తామన్నారు.అయితే భారీ వాహనాలకు మాత్రం ఉప్పల్ స్టేడియం వైపు అనుమతి లేదని తెలిపారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి రాత్రి 11.30 గంటల మధ్య కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేస్తున్నట్లు నోటీసులు జారీ చేశారు. వరంగల్ హైవే నుంచి చెంగిచెర్ల వైపు వెళ్లే వాహనాలను చెంగిచెర్ల ఎక్స్‌రోడ్, చెర్లపల్లి, ఐఓసీఎల్, ఎన్ఎఫ్‌సి రోడ్డు వైపు మళ్లించనున్నట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు ఎల్‌బినగర్ నుంచి నాగోల్ వైపు వెళ్లే ఈ వాహనాలను, నాగోల్ మెట్రో స్టేషన్ వైపు నుంచి హెచ్‌ఎండిఎ, బోడుప్పల్, చెంగిచెర్ల ఎక్స్‌రోడ్డు మీదుగా, మల్లాపూర్ నుంచి నాచారం ఐడిఎ వైపు వెళ్లే భారీ వాహనాలను, నాచారం ఐడిఎ నుంచి చెర్లపల్లి, చెంగిచెర్ల మీదుగా మళ్లించనున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు.కాగా ఇక 2019 తర్వాత హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు.

## ఆశించిన జన స్పందన

### ప్రధాని పర్యటనతో బిజెపి శ్రేణుల్లో జోష్

హైదరాబాద్, ఏప్రిల్ 8,ప్రభాతవార్త: సిటీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన బిజెపి శ్రేణులు, అభిమానుల్లో కొత్తజోష్ నింపింది. శనివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో వందేమాతరం రైల్ ప్రారంభించి అనంతరం పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. ఈకార్యక్రమానికి అంచనాలకు మంచి కార్యకర్తలు,నాయకులు హాజరుకావడంతో మోదీ సహా ముఖ్యనేతల్లో కొత్త ఉత్సాహం నింపింది. ముందుగా నిర్ణయించిన సమయం కంటే మోదీ ఎక్కువసేపే ప్రసంగం సాగింది. అధికారిక కార్యక్రమం అయినప్పటికీ తక్కువ వ్యధిలోనే నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆశించిన జన స్పందన కనిపించడం, ముఖ్యంగా భారీ ఎత్తున యువకులు హాజరు కావడటం పార్టీ నేతల్లో పూర్తి సంతృప్తిని నింపింది. వివిధ డివిజన్ల నుంచి కార్పొరేటర్లు నాయకులు జనాన్ని పెద్దఎత్తున తరలించడంలో విజయవంతం అయ్యారు. బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈసభకు అంబర్‌పేట్, ముషీరాబాద్, మలక్‌పేట్, సరూర్‌నగర్, ఎల్బీనగర్, సనత్‌నగర్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, శేరిలిం గంపల్లి, రాజేంద్రనగర్, ఉప్పల్, మల్కాజ్‌గిరి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ చార్మినార్, చాంద్రాయణగుట్ట, గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి జనసమీకరణ చేశారు. కొంతమంది అభిమానులు కమలం పువ్వు గుర్తుతో చేతిలో పట్టుకుని ముఖానికి మోదీ మాస్కులు ధరించి సందడి చేశారు. ఈరెండు కార్యక్రమాలు కేవలం నగరానికే పరిమితమైనా.. నగర వ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో ప్రధానమంత్రికి స్వాగతం పలుకుతూ భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశిస్తున్నవారు, బిజెపి కార్పొరేటర్లు ఇలా ప్రధాన మంత్రికి స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో బేగంపేట్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో కాషాయజెండాలు రెపరెపలాడాయి.



సభకు హాజరైన తరుణ్‌చుగ్, బండి సంజయ్, లక్ష్మణ్, బాబుమోహన్, రఘునందన్‌రావు తదితరులు



ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

## పరేడ్ గ్రౌండ్ | కాషాయమయం

**తెలంగాణా జిల్లాల నుంచి తరలి వచ్చిన బీజేపీ శ్రేణులు**

**మోదీ మోదీ నినాదాలతో మార్మోగిన పరేడ్ గ్రౌండ్**

**వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా టెంట్లతో పటిష్టమైన ఏర్పాట్లు**

**కేంద్ర బలగాలు కనుసన్నల్లో ప్రధాని పర్యటన ప్రాంతాలు**

బేగంపేట ఏప్రిల్ 8, ప్రభాతవార్త : భారత ప్రధాని మోదీ నేడు హైదరాబాద్ పర్యటన లో భాగంగా సికి ంద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు కాషాయ దళం పోటెత్తింది. పరేడ్ మైదానంతో పాటు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ,బేగంపేట విమానాశ్రయంతో పాటు ప్రధాని ప్రయాణిస్తున్న మార్గాల్లో బీజేపీ శ్రేణులు కమలం జెండాలు,బ్యానర్లు,భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రధాని మోదీ కి ఘన స్వాగతం పలికాయి.ఈ సందర్భంగా పరేడ్ మైదానం మోదీ రాకకు ముందే కమల దళ కార్యకర్తలు,నేతలతో నిండిపోయింది. ప్రధాని పాల్గొననున్న బహిరంగ సభ కావడంతో పరేడ్ మైదానంతో పాటు ఆయన ప్రయాణించే మార్గాలు మొత్తం కేంద్ర బలగాల కనుసన్న ల్లో పటిష్టమైన నిఘా నడుమ సాగింది.ప్రధాని పరేడ్ మైదనానికి చేరుకున్న సమయంలో నమో, నమో, మోదీ, మోదీ నినాదాలతో మార్మోగిపోయింది. ప్రధాని సభను విజయవంతం చేసేందుకు జంటనగరాలతో పాటు జిల్లాల నుంచి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆర్టీసీ,ప్రయివేటు బస్సుల్లో తరలి వచ్చారు.

**భారీ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా టెంట్లు ఏర్పాటు..** ప్రధాని మోదీ పాల్గొననున్న బహిరంగ సభ వర్షం వచ్చినా ఎటువంటి ఇబ్బంది లేకుండా పరేడ్ మైదానం ప్రాంగణంలో టెంట్లు వేసారు.ప్రధాని ప్రసంగం వినేందుకు, వీక్షించేందుకు వీలుగా టీవీలు ఏర్పాటు చేసారు.రక్షణలో భాగంగా పరేడ్ మైదానంలో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసారు. మీడియా గ్యాలరీతో పాటు కార్యకర్తలకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేసారు. దీంతో ప్రధాని ప్రసంగాన్ని వారు శ్రద్దగా వినే అవకాశం కలిగింది.

**కాషాయ మయంగా పరేడ్ మైదానం ప్రాంతం..** ప్రధాని మోదీ పరేడ్ మైదానంలో ప్రజల నుద్దేశించి ప్రసంగించనుండటంతో మైదానం చుట్టు పక్కల ప్రాంతాలు కాషాయ మయంగా మారిపోయాయి. రాష్ట్ర పార్టీ నాయకులు,జంటనగరాలకు చెందిన నాయకులు,కార్పోరేటర్లు తదితరులు ఎక్కడి కక్కడ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసారు. పరేడ్ మైదానంలో కూడా భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేసారు.

**మోడీ రామ భక్తుడు.. కేసీఆర్ రమ్ భక్తుడు.. ప్రధాని సభలో పోస్టర్ కలకలం** పరేడ్ మైదానంలో జరిగిన సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీ కార్యకర్తలు ఫుల్ జోష్‌తో మోడీ మోడీ నినాదాలతో హోరెత్తించారు. ఈ సమయంలో జనం మధ్య నుంచి ఒక పోస్టర్ దర్శనం ఇవ్వడం కలకలం రేపింది.ఈ సభకు హాజరైన ఓ వ్యక్తి కాంగ్రెస్,బీఆర్ఎస్ టార్గెట్ గా పోస్టర్‌ను ప్రదర్శించాడు.ఇందులో ప్రధాని మోడీ రామభక్తుడు. రాహుల్ గాంధీరోమ్ భక్తుడు, సీఎం కేసీఆర్ రమ్ భక్తుడు అని పేర్కొన్నాడు.

**వీఐపీ పాసులతో వచ్చిన బీజేపీ కార్యకర్తలు, గందరగోళం** ప్రధాని మోడీ మీటింగ్ జరగుతున్న పరేడ్ మైదానం వీఐపీ గేటు వద్ద గందరగోళం నెలకొంది.వీఐపీ పాసులు తీసుకుని పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు రావడంతో వారిని అదుపు చేసేందుకు పోలీసులు నానా అవస్థలు పడాల్సి వచ్చింది.ఒక్కసారిగా వారు లోపలికి వెళ్లేందుకు యత్నించడం పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.అనంతరం పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చి ఒకరి తరువాత మరొకరిని లోపలికి పంపించారు.

**మీడియాపై పోలీసుల దురుసు ప్రవర్తన..** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వద్ద ప్రధాని మోడీ బహిరంగ సభను కవరేజీ చేసేందుకు వెళ్లిన మీడియాపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు.మోడీ పర్యటన కవరేజ్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై ఏసీపీ రమేష్ నెట్టివేస్తూ దురుసుగా ప్రవర్తించడం కలకలం సృష్టించింది. మహిళా జర్నలిస్ట్ అని కూడా చూడకుండా ఏసీపీ దురుసుగా మీరు ఇక్కడ ఉండకూడదు వెళ్లిపోండి అంటూ వారిని నెట్టివేయడంతో మీడియా ప్రతినిధులు అక్కడే కింద కూర్చుని నిరసన వ్యక్తం చేసారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఎమర్జెన్సీ ఉంది

### నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్(ఎన్‌సిపిసిఆర్) పూర్వ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ శాంతా సిన్హా

చిక్కడపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఎమర్జెన్సీ ఉందని రామన్ మెగసెసే అవార్డుగ్రహీత, నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్(ఎన్‌సిపిసిఆర్) పూర్వ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ శాంతా సిన్హా అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎంవి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల కార్మికుల నిర్మూలన అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ శాంతా సిన్హా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 99శాతం మంది పిల్లలు స్కూళ్లలో ఉన్నారని చెబుతోందని, ఇది అసత్యమని, నేటి రాష్ట్రంలో 14 నుంచి 18 సంవత్సరాల పిల్లలు బడులలో ఉండడం లేదని, నేటికి కూడా దాదాపు 10 నుంచి 16 కిలోమీటర్ల మేర ఇంకా నడుచుకూంటూ స్కూళల్లో చదువుకునేందుకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. ప్రతి గ్రామపంచాయితీ లేదా మున్సిపల్ వార్డులలో 18 సంవత్సరాల పిల్లల జాబితాను తయారు చేసి ఉంచాలని, వలసల నుంచి వచ్చిన పిల్లలు, వేరే ప్రాంతాలకు వెళ్లిన పిల్లల జాబితా తయారు చేయాలని, బాల కార్మికులు, పనులుమానేసి బడికి వస్తున్న పిల్లల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించి వయస్సుకు తగ్గ తరగతులకు సిద్ధం చేయాలని, ఆయా ప్రాంతాలలో బాలల రక్షణకు సామాజిక కార్యకర్తను, ఆశ కార్యకర్త, ఆంగన్వాడీ కార్యకర్తలాగా బాలల హక్కుల రక్షణకు నియమించాలని, బాలకార్మికత ఏరూపంలో ఉన్నా అది చట్టరీత్యా నేరం అని తీర్మానించాలని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, విద్య బాలల హక్కు అనే విషయాన్ని రాజీలేని నియమంగా ఆదరించాలని సమావేశం సూచించింది.

## మాతృత్వాన్ని చాటిన కానిస్టేబుల్ కన్యాకుమారి

### ఎస్.ఐ అభ్యర్థి బిడ్డకు పాలిచ్చిన కానిస్టేబుల్

నార్సింగి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : గండిపేటలోని ఎంజిఐటి కళాశాల వద్ద ఓ మహిళా కానిస్టేబుల్ రెండు నెలల పసికందుకు పాలుపట్టి తన మాతృత్వాన్ని చాటుకున్నారు. ఖాకీ దుస్తుల్లో ఉన్నా.. దాని వెనుకాల మాతృత్వం, మానవత్వం ఉన్నాయని ఆ కానిస్టేబుల్ తన ప్రవర్తనతో నిరూపించుకున్నారు. శనివారం గండిపేట్‌లోని ఎంజిఐటి కళాశాలకు ఎస్.ఐ పరీక్ష రాసేందుకు అఖిల అనే అభ్యర్థి తన రెండు నెలల పసిగుడ్డుతో కలిసి వచ్చి, సెంటర్ బయట తన కుటుంబ సభ్యులకు ఆ పసిబిడ్డను ఇచ్చి సెంటర్‌లోకి వెళ్లింది. కొంత సమయం తరువాత ఆ బిడ్డ తల్లిపాల కోసం గుక్కపెట్టి ఏడువడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఆ పసిపాపకు పాలిచ్చి పడుకోబెట్టింది. దీంతో అఖిల కుటుంబ సభ్యులు కానిస్టేబుల్‌కు ప్రత్యేన కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులంటే ఇప్పటి వరకు మాకు మరో రకమైన అభిప్రాయం ఉండేదని, ఇప్పుడు కానిస్టేబుల్ స్పందించిన తీరు చూసి మా ఆలోచన తప్పని తెలిసిందన్నారు. తమ కానిస్టేబుల్ పసిపాపకు పాలిచ్చి ఆడించి, మానవత్వంను చాటిందని తెలుసుకున్న నార్సింగి ఏసీపీ రమణాగౌడ్, ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌లతో పాటు ఎస్.ఐలు, తోటి కానిస్టేబుళ్లు అందరూ కన్యాకుమారిని అభినందిచారు.

## దోమల నివారణ మందు సేవించి చిన్నారి మృతి



అబ్బుజకీర్ (ఫైల్‌ఫోటో)

సైబరాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : తల్లి వంట చేసుకుంటుండగా ఏడాదిన్నర వయసుగల బాలుడు ఆడుకుంటూ దోమల నివారణకు ఉపయోగించే రసాయనం తాగి మృతిచెందాడు. హైదరాబాద్ చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తారానగర్‌లో చోటుచేసుకున్న ఈఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం ఈఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌కు చెందిన మహ్మద్ జుబేర్ జీవనోపాధికోసం శేరిలింగంపల్లికి వలసవచ్చి స్థానికంగా తారానగర్‌లో నివాసముంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య నలుగురు పిల్లలుండగా చిన్నకుమారుడైన అబ్బుజకీర్(ఏడాదిన్నర) ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఆడుకుంటూ దోమల నివారణకోసం ఉపయోగించే ఆలౌట్ లిక్విడ్‌ను తాగాడు. ఆ సమయంలో వంట చేసుకుంటున్న బాలుని తల్లి అనంతరం బాలునివద్ద నుంచి లిక్విడ్ వాసన వస్తుండడంతో అప్రమత్తమై విషయాన్ని తన భర్తకు తెలిపింది. బాలున్ని స్థానికంగా ఉన్న ఓ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే పరిస్థితి విషమించిందని వైద్యులు తెలపడంతో అత్యవసర చికిత్సకోసం నగరంలోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ బాలుడు అదేరోజు రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో మృతిచెందాడని అక్కడి వైద్యులు తేల్చారు.

## విభజన హామీలు అమలు చేయని ప్రధాని

### తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్న కేంద్రం.. సిపిఎం ఆధ్వర్యంలో ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో భారీ నిరసన ప్రదర్శన



మోడీ గోబ్యాక్ అంటూ ర్యాలీ నిర్వహించిన సిపిఎం రాష్ట్ర, నగర నాయకులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్న ప్రధానమంత్రి మోదీకి వ్యతిరేకంగా 'మోదీ గోబ్యాక్' అంటూ సిపిఎం నాయకులు, కార్యకర్తలు మోదీ పర్య టనను వ్యతిరేకిస్తూ గోల్కొండక్రాస్ రోడ్స్ నుంచి ఆర్టీసిక్రాస్‌రోడ్స్ వరకు సిపిఎం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన సిపిఎం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. 'తెలంగాణ విరోధి మోదీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం ఎక్కడ, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలేవీ, సింగరేణి ప్రైవేటీకరణ ఆపాలి, కేంద్ర ప్రభుత్వ నినాదాలు నశిం చాలి అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ ప్రదర్శనకు అనుమతులు లేవంట పోలీసులు సిపిఎం నేతలను నిలువరించారు. షరతులతో అనుమతులు ఇవ్వ డంతో ప్రదర్శన యధావిధిగా కొనసాగించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు డీజీ.నరసింహారావు, టి.జ్యోతి మాట్లా డుతూ కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి తీవ్రంగా అన్యా యానికి గురిచేస్తోందని, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు అవుతున్నా విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా గుజరాత్‌లో ఇనుప ఖనిజాన్ని అదానీకి కట్టబెట్టారని, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అమలు చేయకుండా అభివృద్ధి పనులకు శంకుస్థాపక చేసేందుకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సింగరేణి ప్రైవేటీకరించేం దుకు కుట్రలు పన్నుతున్నారనని, అందుకే టెండర్లు పిలి చారన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నార ని, ఫెడరల్ వ్యవస్థకు తూట్లుపొడుస్తున్నారని అన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో రాష్ట్ర కమిటీ సభ్యులు బి.రవికుమార్, ఆర్.శ్రీరామ్‌నాయక్, టి.స్కైలాబ్‌బాబు, జె.బాబురావు, బి.ప్రసాద్, ఎం.అడివయ్య, నగర నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డ నిందితులు

### 30కిలోల ఎండు గంజాయి, ఆటో, సెల్‌ఫోన్లు, నగదు స్వాధీనం

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: ఎండు గంజాయి రవాణా చేస్తూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎండు గంజాయిని రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారంతో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 44 సుచిత్రా చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారు. సుచిత్ర నుంచి బోయిన్‌పల్లికి వెళ్తున్న ప్యాసింజర్ ఆటో అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో తనిఖీలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు 30కిలోల ఎండు గంజాయితో పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా భద్రాద్రి కొత్త గూడెంకు చెందిన వాంకుడోతు ఉపేందర్(28), మహబూబాద్‌కు చెందిన తెజావత్ ఉపేందర్‌గా గుర్తించారు. నిందితులు ఈనెల6న ఆనంద్ అనే వ్యక్తి నుంచి 15ప్యాకెట్లు దాదాపు 30కిలోల ఎండు గంజాయిని రూ.50వేలకు విక్రయించి శుక్రవారం ప్యాసింజర్ ఆటోలో రవాణా చేస్తున్న సమయంలో తనిఖీలో పోలీసులకు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి ప్యాసింజర్ ఆటో టీఎస్04యూబి 5246, మూడు సెల్‌ఫోన్లు, రూ.6500 నగదు,ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు.



నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ షలో పాల్గొన్న నిహారిక

## నరేంద్రమోడీ రాకను నిరసిస్తూ ఒయూలో ఆందోళన.. పలువురు అరెస్టు



ఒయు ఎన్‌సీసీ గేట్ వద్ద ప్రధాని నరేంద్రమోది దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

తార్నాక, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: తెలంగాణ అభివృద్ధికి ఆటకంగా ప్రధాని నరేంద్రమోది మారారని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోది రాకను నిరసిస్తూ శనివారం ఒ.యూలో బీఆర్‌ఎస్వీ నాయకులు ర్యాలీ నిర్వహించి ఎన్‌సీసీ గేట్ వద్ద ప్రధాని నరేంద్రమోది దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తుంగబాలు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి సహకరించని మోది ఇక్కడ ఆర్భాటాలు చేసేందుకు వస్తున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టుకు జాతీయ హోద కల్పించలేదని, సింగరేణిని ప్రవేట్‌పరం చేస్తారా అన్నారు. విభజన హామిలని పూర్తి గా పక్క నపెట్టారని ఆరోపించారు. ఒకే వందేభారత్ రైలును పలు మార్లు ప్రారంభించిన ఘనత పీఎంకే దక్కిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి నిధులను ప్రధాని నరేంద్రమోది ఇవ్వడంలేదన్నారు. ఈ సందర్భంగా పలువురిని ఒ.యూ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోతి విజయ్, బీఆర్‌ఎస్వీ కార్యదర్శి పెద్దమ్మ రమేష్, శిగ వెంకట్, వేరు వాండ్ల కృష్ణ, మేకల రవి, బొల్లు నాగరాజు యాదవ్, జంగయ్య, కొమ్మనబోయిన సైదులు యాదవ్, కాటం శివకుమార్, నాగారం ప్రశాంత్, ముట్టపోతుల రమేష్ గౌడ్, శ్రీనునాయక్, అనుమల రేణు, వెలపు కొండ రామకృష్ణ, మిద్దె సురేష్, సంతప్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మైనార్టీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వమే



చింతల్ డివిజన్ వివేకానందనగర్ షాబుద్దీన్ బస్తీ నూర్ మజీద్‌లో బహుమతులను పంపిణీచేస్తున్న చింతల్ కార్పొరేటర్ మహ్మద్ రషీదా మహ్మద్‌రఫీ వార్డు సభ్యులు ప్రభాకర్‌గుప్తా, బసవరాజ్

**కార్పొరేటర్ రషీదా మహ్మద్‌రఫీ**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: ప్రపంచంలోనే మైనార్టీలకు పండుగ బహుమతులను పంపిణీ చేస్తున్న ఏకైన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా మహ్మద్‌రఫీ అన్నారు. చింతల్ డివిజన్ వివేకానందనగర్ షాబుద్దీన్ బస్తీ నూర్ మజీద్‌లో రంజాన్ గిఫ్టుప్యాక్‌లను పంపిణీచేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ మైనార్టీలకు ఉన్నత విద్యకోసం స్కాలర్‌షిప్‌లు, మైనార్టీలకు రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రభాకర్‌గుప్తా, శేఖర్‌రావు, బసవరాజు, చాంద్‌పాషా, అలీ, యాదగిరి, సమైక్య అధ్యక్షురాలు స్వర్ణలతారెడ్డి, మాలతి, సరిత, పద్మ, జ్యోతి, మహబూబ్‌బాయ్, ముస్తాక్ అహ్మద్, మిట్టల్, మస్తాన్, ఇస్మాయిల్, మూసా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు మోడీని నమ్మే ప్రసక్తేలేదు : సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిని ఒకరు ఒకరు కాపాడుకోవడం కోసం ప్రజల్ని మభ్యపెడుతూ మోసం చేస్తున్నాయని రాష్ట్ర ప్రజలు మోడీని నమ్మే ప్రసక్తేలేదని పిసిసి సభ్యులు డాక్టర్ సత్యంశ్రీరంగం ఆరోపించారు. సమస్త తెలంగాణ ప్రజల పక్షాన, తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పర్టీ పక్షాన ప్రజలు ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణాను పట్టించుకోలేదని, ఈరోజు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం మా లక్ష్యం అన్న మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 20వేల కోట్లతో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ పనులను ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల చిరకాల కోరిక అయిన బయ్యారంలో ఉక్కు కార్మాగారం పనులను, కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ఎందుకు ఏర్పాటు చేయడంలేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల పట్ల ఎందుకు వివక్ష చూపుతున్నారని, తొమ్మిదిన్నరేళ్ళుగా కాం గ్రెస్‌పార్టీ ఇటు రాష్ట్రంలో అటు పార్లమెంట్‌లో అనేక సందర్భాల్లో రాష్ట్రానికి చట్టం ద్వారా రావాల్సిన హక్కులు, రాయితీలపై గట్టిగా అడుగుతున్నప్పటికీ ప్రతీసారి ఏదో ఒక మాయమాటలు చెప్పి దాటవేసింది వాస్తవం కాదా అన్నారు. ఈ రోజు మోడీ కేం ద్రం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. తెలంగాణాలోని వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన 450 కోట్ల రూపాయల నిధులను ఎప్పుడు మంజూరు చేస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన నిధులను కూడా ఏవో సాకులు చెప్పి ఎందుకు నిలిపివేస్తున్నారని అన్నారు. 2014లో ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఇప్పటివరకు కేటాయించిన పథకాలు, ప్రాజెక్టుల వివరాలు చెప్పగలరా అని సత్యంశ్రీరంగం ప్రశ్నించారు.

## బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంకు భారీగా తరలిరాండి

**గండిపేట్ మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సింహ్మ**



నార్సింగి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఈ నెల 10.వ,తేదీన ఉదయం 10.గంటలకు నార్సింగి మున్సిపాలిటీలోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ "ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గండిపేట్ మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనంకు రంగారెడ్డి జిల్లా ఇంచార్జి ఎల్.రమణ, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరువుతున్నారని వివరించారు. సుమారు 1200 మంది బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ సమావేశంలో పాల్గొంటరాని నర్సిహ్మ స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంను అనతి కాలంలోనే అన్ని రంగాలలో దేశానికి దిక్సూచిలా మార్చరని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికి సమ ప్రాధాన్యతనిస్తుండడం వలన వేగంగా అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఆసరా పించన్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్లు, కేసీఆర్ కిట్లు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మీ, 24.గంటల నాణ్యమైన కరెంటు వంటి అనేక పతకాలు సమర్థవంతంగా అమలు చేయడంతో ఇతర రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులు, ఐఏఎస్ అధికారులు మన రాష్ట్రానికి వచ్చి అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనాలలో బిఆర్‌ఎస్ సర్కారు చేసిన అభివృద్దిని ప్రజలలోకి తీసుకెళ్లే మార్గలపై పార్టీ పెద్దలు మనకు దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. భారీ ఎత్తున బిఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరళి వచ్చి ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని కోరారు.

## నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి



అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల జేఏసీ బృందం

**ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం**

హైదరాబాద్: ఏప్రిల్ 8,ప్రభాతవార్త: దేశరాజధానిఢిల్లీలో నిర్మించిన నూతన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ట్యాంక్‌బండ్‌పైగల 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని తమ బృందంలో కలిసి సందర్శించారు.ఈసందర్భంగా అక్కడ జరుగున్న పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడమే కాకుండా 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. అందుకు దేశ ప్రజలందరూ కెసిఆర్‌కురుణపడి ఉంటారన్నారు. ఈనెల 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని విజయంతం చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం దళితబహునుల గౌరవాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకుంటుంటే.. కేంద్రప్రభుత్వం మాత్రం ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్‌పరం చేసే పనిలో ఉందన్నారు. పిఎం నరేంద్రమోదీ స్పందించి వెంటనే పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గంధంరాములు, ఒరుగంటి వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ఉపకరణాలతో విద్యాభోధన సులభం



ప్రదర్శనను తిలకిస్తున్న అనిల్‌స్వరూప్, సోనాల్ అంద్రూస్

**మాజీ ఐఏఎస్ అధికారి అనిల్ స్వరూప్**

హైదరాబాద్, ఏప్రిల్ 8,ప్రభాతవార్త: మారుతున్న కాలానుగుణంగా విద్యాభోధనలో మార్పులు అవసరమని నేటి తరం విద్యార్థులకు ఉపకరణాల ద్వారా విద్యాభోధన చేస్తే సులభంగా అర్థం చేసుకుంటారని ఇండియన్ స్కూల్ ఎడ్యుకేషన్ మాజీ సెక్రటరీ రిటైర్ట్ ఐఏఎస్ అధికారి అనిల్ స్వరూప్ అన్నారు. ఈమేరకు శనివారం మాదాపూర్‌లోని స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్స్‌లో ఇంటిగ్రేటెడ్ ప్రీస్కూల్ టీచర్స్ ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు "టిపిటిటిఏ-ఫెస్ట్ " (వినూత్నమైన విద్యాభోధన ఉపకరణాల ప్రదర్శన) ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ నిపుణురాలు సుల్తానా మొయిద్, ఐపిటిటిఏ డైరెక్టర్ సోనాల్ అంద్రూస్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ జాతీయ విద్యా విధానం తాజాగా గుర్తించిన సర్వేల్లో పిల్లలు తమ ప్రారంభ సంవత్సరాల్లో వారి మేధో అభివృద్ధి అవసరమని దీన్ని గుర్తించిన ఐపిటిటిఏ వంటి సంస్థలు బోధన సామర్థ్యం కలిగిన అత్యుత్తమ శిక్షణ పొందిన ఉపాధ్యాయులను అందించడం సంతోషకరమన్నారు. భారతదేశంలో ఆలోచనకు కొదవ లేదు కానీ ఆలోచనను ఆచరణలో నిలబెట్టుదుకు కొన్నేళ్లుగా సవాళ్లు ఎదుర్కొనాల్సి వచ్చిందన్నారు. ముఖ్యనంగా నూతన విద్యావిధానం అనేది చిన్నపిల్లల మానసికాభివృద్ధిపై దృష్టిపెడుతుందని మీరూ అదేచేస్తున్నారని వారిని అభినందించారు.

## ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న బిఆర్‌ఎస్



ఆత్మీయ సమేళ్కనంలో మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ దాసోజ్ శ్రావణ్,నాంపల్లి ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అప్జల్‌గంజ్,ఏప్రిల్ 8ప్రభాతవార్త: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నట్లు హైదరాబాద్ జిల్లా బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ దాసోజ్‌శ్రావణ్ అన్నారు.నాంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆసిఫ్‌నగర్‌లో నిర్వహించిన బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్ని ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనం ద్వారా పార్టీని మరింతబలోపేతం చేయాలన్నారు. నాంపల్లి నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని డివిజన్‌లల్లో కలిసి కట్టుగా పటిష్టత పర్చేందుకు పాటుపడుతున్నట్లు చెప్పారు.బిఆర్‌ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.పార్టీ కోసం కష్టపడి పని నాయకులకు,కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోండా డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడికి మంత్రి పరామర్శ



మోండా డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆకుల హారిక్రిష్ణను పరామర్శిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: మోండా డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆకుల హారిక్రిష్ణ అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పశుసంవర్ధ, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం ఆసుపత్రికి వెళ్లి హారిక్రిష్ణ ఆరోగ్యస్థితిని అడిగి తెలుసుకున్నారు. హారిక్రిష్ణకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

## కార్వాన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



డాక్టర్ రోహిన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్వాన్ కాంగ్రెస్ నాయకులు

మెహిదీపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆపార్టీ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల కృష్ణ తెలిపారు. శనివారం నియోజక వర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ రోహిన్‌రెడ్డిని కలిసి స్థానిక పరిస్థితులతో పాటు డివిజన్ అధ్యక్షుల విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా కూరాకుల క్రిష్ణ మాట్లాడుతూ.. నియోకవర్గానికి చెందిన సీనియర్ నాయకులకు టిపిసిసి, డిసిసిలో అవకాశాలు కల్పించాలన్నారు. అదే విధంగా స్థానికంగా ఉన్న టువంటి డివిజన్ అధ్యక్షుల పోస్టులను యువకార్యకర్తలకు కెటాయించాలని కోరారు. అనంతరం ఆయకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో కార్వాన్ నియోజకవర్గ బి-బ్లాక్ అధ్యక్షులు చంటిబాబు, జీహెచ్‌ఎంసీ జనరల్ సెక్రటరీ ముంగి రఘుపాల్‌రెడ్డి నాయకులు ఆకుల చంద్రశేఖర్, శ్రీరాములు, గిరి, అబ్దుల్ అహ్మద్, ప్రేమ్ కిషోర్, గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి



గాయిత్రినగర్‌లో ది నెక్స్ట్ స్కూల్‌లో తల్లిదండ్రులు, చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ జితేందర్

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు పెద్దలపట్ల గౌరవాన్ని పెంపొందించుకునే విధంగా వారికి అవగాహన కల్పిస్తున్నామని ది నెక్స్ట్ స్కూల్ డైరెక్టర్ జితేందర్ అన్నారు. శనివారం గాయిత్రినగర్‌లోని ది నెక్స్ట్ స్కూల్‌లో చిన్నారుల తల్లిదండ్రులకు అవినాభావ సంబంధాలపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో తల్లిదండ్రులకు, చిన్నారులకు ఆటల పోటీలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీలత, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



రైల్వే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరైన ప్రధాని నరేంద్రమోదీని కలిసిన బిజేపీ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి బిజేపీ నాయకులు

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: పరిశ్రమల సెలవు దినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. జీడిమెట్ల సబ్ స్టేషన్111కేవీ రాఘవ, జేఈటీఎల్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు, 11కేవీ ఫేజ్1,2 ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12:30గంటల నుంచి 2గంటల వరకు విద్యుత్ ఉండదు. అదే విధంగా 11కేవీ సీఎస్ వైర్స్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, 11కేవీ ఏపీఐఐసీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:30గంటల నుంచి 4:30గంటల వరకు విద్యుత్ ఉండదు.జీడిమెట్ల సబ్ స్టేషన్3 11కేవీ యూఎస్‌పి ఆర్గానిక్స్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, జీడిమెట్ల సబ్ స్టేషన్4 పరిధిలోని 11కేవీ ఠాగూర్, మహేశ్వరి ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2:30గంటల నుంచి 3:30గంటల వరకు, 11కేవీ ఆక్సిస్ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

## సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయి



బిఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేసిన దృశ్యం

తిరుమలగిరి,ఏప్రిల్ 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ముఖ్య మంత్రి కేసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ ఉద్యమ కారుడు రంగ రవిందర్ గుప్త అన్నారు. శనివారం బిఆర్‌ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ఉద్యమ కారుడు రంగ రవిందర్ గుప్త, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను తిరుమలగిరి పోలీసులు ముందుస్తు అరెస్టు చేశారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధానీ సభకు వ్యతిరేక బిఆర్‌ఎస్ గోడపత్రిక వెలువడంతో సభకు అంతరాయం కలుగకుండా ఉండేందుకు పోలీసుల ఉన్నతాధికారుల అదేశాల మేరకు బిఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగ రవిందర్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకు వచ్చిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధిని ఓర్వలేక బిజెపి నాయకులు ముఖ్య మంత్రిపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని ఆయన తెలిపారు. అరెస్టు అయిన వారిలో బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పరేడ్ గ్రౌండ్‌కు భారీగా తరలిన బండ్లగూడ బీజేపీ నాయకులు



సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మోదీ సభకు తరలి వెళ్తున్న బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ బీజేపీ శ్రేణులు

నార్సింగి, మార్చి 8 ప్రభాతవార్త : సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సభకు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ నుంచి భారీ ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్ నాయకత్వంలో వంద మందికి పైగా బీజేపీ శ్రేణులు జైజై మాత, భారత్ మాత... నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలీ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ కార్లు, ద్విచక్రవాహనాలపై తరలి వెళ్లారు. మోదీ సభకు తరలి వెళ్లిన వారిలో బీజేపీ రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్‌గౌడ్, మహాలింగంగౌడ్, కార్పొరేటర్ భూపాల్‌గౌడ్, ప్రశాంత్ నాయక్, సీనియర్‌నేత పిఎస్.మల్లారెడ్డి, నరేష్ యాదవ్, గోపాలకృష్ణ, శ్రీనివాస్, శేఖర్, శివలీల, శ్రీనివాస్, పనవ్, సాయి, నర్సిహ్మా తదితరులు ఉన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



పాఠశాల ఉపాధ్యాయులతో సోమశేఖర్‌రెడ్డి

జీడిమెట్ల, ఏప్రిల్8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆర్జున్ పాఠశాలల నిర్వహించిన గ్రా డ్యుయేషన్ డే కార్యక్రమానికి కార్పొరేటర్ హేమలతరెడ్డి కుమారుడు సోమశేఖర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలను ప్రారంభించి 7సంవత్సరాలు పూర్తి చేసుకొని 8వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భం గా పాఠశాల కరెస్పాండెంట్ సత్యనారాయణకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులందరు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, రాజీవ్ గృహకల్ప అధ్యక్షుడు శివగౌడ్, తిరుపతి, వెంకట్‌రెడ్డి, జహంగీర్, సంతోష్, రవి పాల్గొన్నారు.

## సభకు తరలివెళ్లిన బిజెపి నాయకులు



బేగంబజార్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర పర్యటన నిమిత్తం వచ్చిన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి బహిరంగ సభకు బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న తరలివెళ్లారు. బేగంబజార్, గన్‌ఫౌండ్రి,గోషామహల్ డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున్న బిజెపి నాయకులు అవినాష్‌దేవుడా, యోగేష్‌ముదిరాజ్, తమ నాయకులు, కార్యకర్తలతో బస్సులో తరలివెళ్లారు. గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ బిస్వా, దళిత మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంప్రకాష్ బిస్వా,బిజెపినాయకులు, రాకేష్,నాగేశ్వరరావు ర్యాలీ గన్‌ఫౌండ్రి వరకు వెళ్లి అక్కడనుంచి ఆర్‌టిసి బస్సుల్లో తరలివెళ్లారు.

## భార్య ఆత్మహత్మకు కారకుడైన భర్త అరెస్ట్

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : భర్త వేధింపులు భరించలేక ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. భార్య మృతికి కారకుడైన భర్తను పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అత్తాపూర్ అవుట్ పోలీస్ స్టేషన్ అదనపు ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం.. బీదర్‌కు చెందిన నందిని (24) రత్నదీప్ (29)లు భార్యాభర్తలు. కాగా రత్నదీప్ ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. దంపతులిద్దరూ తేజేష్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. కాగా గత కొంత కాలం నుంచి భర్త రత్నదీప్‌తో పాటు అత్త మామలు కలిసి నందినినీ అదనపు కట్నం కోసం వేధిస్తున్నారు. భర్త, అత్తింటి కుటుంబ సభ్యులు పెట్టిన బాధలు భరించలేక నందిని ఈ నెల ఆరవ తేదీన ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తమ బిడ్డను చిత్ర హింసలు పెట్టి భర్త, అత్త మామలు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారంటూ నందినీ తలిదల్లడులు ఆరోపించారు.కాగా నందినీ ఆత్మహత్యకు కారకుడైన భర్త రత్నదీప్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ అదనపు సిఐ క్రాంతికుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణకు తీరని ద్రోహం చేసిన
# బిజెపి సర్కార్‌పై తిరుగుబాటు చేయాలి

**దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్**

సైఫాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: తెలంగాణ తీరని ద్రోహం చేసిన ప్రధాని నరేంద్రమోదీ బిజెపి సర్కార్‌పై పౌర సమాజం తిరుగుబాటు చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదలను అంబాని, అదానీ కార్పోరేట్ వర్గాలకు దారదత్తం చేయడమే కాకుండా తెలంగాణ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. శనివారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని, నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయబోమని కే ంద్ర ప్రభుత్వం ప్రకటించడం దారుణమన్నారు. సింగరేణి ప్రాంతంలో అతి పెద్ద నాలుగు బోగ్గు బ్లాక్‌లను గుజరాతి ప్రైవేటు కాంట్రాక్టర్లకు వేలంపాటలో కట్టబెట్టారన్నారు. ఖమ్మం జిల్లా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని నిరి ్మస్తామని విభజన చట్టంలో పేర్కొనప ్పటికి నిరి ్మంచకుండా మోసం చేశారని ఆరోపించారు. ఇప్పటికే గ్యాస్, పెట్రోల్ ధరలతో జిఎస్టీ భారంతో ప్రజల నెత్తిన మోయలేని భారం మోపి ప్రజల బ్రతుకులను దెబ్బతిశారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాల నుంచి ప్రజల సోమ్మును 12 లక్షల 377 కోట్లు ప్రజల సోమ్మును అదానీ, అంబానీల బోగస్ కంపెనీలలో పెట్టుబడి పెట్టించి దేశద్రేహానికి పాల్పడ్డారని ఆయన ధ్వజమెత్తారు. దేశాన్ని భ్రష్టు పట్టించిన బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ మనువాదుల సర్కార్‌ను ఓడించకపోతే దేశ ప్రజలకు భవిష్యత్తు లేదన్నారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు జి.శంకర్, సిహెచ్ కరుణాకర్‌రావు, చిప్పరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీ కార్యకర్తలకు అండగా బిఆర్‌ఎస్ పార్టీ

**హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జీ పుస్తె శ్రీకాంత్**



బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పుస్తె శ్రీకాంత్,సలావుద్దీన్ లోథీ, పుప్పాల రాధాకృష్ణ

చార్మినార్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : పాతబస్తీలోని ప్రతీ కార్యకర్తకు బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జీ పుస్తె శ్రీకాంత్ అన్నారు. మొగల్‌పుర డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు పుప్పాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో చార్మినార్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జీ మహ్మద్ సలావుద్దీన్ లోథీ అధ్యక్షతన శనివారం జరిగిన మొగల్‌పుర డివిజన్ బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేసి పాతబస్తీలో పార్టీని బలోపేతం చేయటానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి చూసి ప్రజలు బిఆర్‌ఎస్ వెంట ఉన్నారని ఆయన తెలియజేశారు. మొగల్‌పుర డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు పుప్పాల రాధాకృష్ణ మాట్లాడుతూ మొగల్‌పుర డివిజన్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావటంతో అందరికి అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు.బిఆర్‌ఎస్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నదని తెలియజేశారు. డివిజన్ అధ్యక్షులు రాధా కృష్ణ, బిఆర్‌ఎస్ నాయకులు ఎస్‌వి. గోపీనాథ్ యాదవ్, విజయ్ కుమార్, సలీం, అరుణ, నీరజ,దాస్, సోను, సునీత, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉస్మాన్‌గంజ్‌లో ఇఫ్తార్ విందు

బేగంబజార్,ఏప్రిల్ 8ప్రభాతవార్త: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉస్మాన్‌గంజ్ రిసాల అబ్దులాలో జాఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్‌నాయకులు గడ్డం ఆశీష్ కుమార్‌యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం సోదరులు భక్తి శ్రద్దలతో ఉపవాసలు పాటించడం సంతోదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

TOP BANK LOAN JOBS

★ Top Bank Hiring Inter & above Candidates for DST Sales, at Uppal, Dilsukh ngr, L.B.Ngr, B.N. Reddy Ngr. Good Salary & Incentives upto 1 lac. Contact: 8686768089.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




బేగంపేట బీజేపీ నాయకులు గోన పద్మ,శ్యాంసన్‌రాజు ఆధ్వర్యంలో వార్డు 2నుంచి మోదీ సభకు తరలి వెళుతున్న కార్యకర్తలు


**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, AT MALKAJGIRI**
**O S NO. 647 OF 2021**

Between:
**Dr. Lakkakula Surya Prakash Rao & another.** ...Plaintiffs
AND
**D. Maisaiah & 5 others.** ...Defendants

1.**R. Anand Babu** S/o R. Balraj, aged 52 years, R/o H.No.1-3-230, Comsary Bazar, Near Bowenpally, Secunderabad, T.S. [D-2]
2.**Dandugula Yadagiri** S/o late D. Laxmaiah, aged 53 years, R/o 9-1-101, Hasmathpet, Old Bowenpally, Manovikasnagar, Hyd-09. [D-4]
3.**Kolan Amarnath Reddy** S/o K. Mallareddy, aged 32 years, R/o Plot No.07, Sairamnagar, Champapet, Saroornagar, Telangana. [D-5]
4.**Srikanth Reddy** S/o Not Known, aged 32 years, R/o Moulali Housing Board Near NFC, Mangapuram Colony, T.S. [D-6]

Please take notice that the Hon'ble Court has directed to publish the notice for your appearance before the Hon'ble I Addl. Junior Civil Judge, Malkajgiri on 14.06.2023, by 10.30 am, in person or through your pleader in the above case failing which you will be determined exparte.

**Sd/- M/s. L.N. BHADRIRAJU**
**MADHURI BHADRIRAJU**
**MALAVIKA BHADRIRAJU**
**KALISIPUDI SRINIVAS**
**Advocates**
H.No.6-4-426, Aditya Nilayam, Krishna Nagar Colony, Bholakpur, Secunderabad-500080, bhadriraju_57@yahoo.co.in
**Cell: 9246508884**



**PUBLIC NOTICE**

Our Clients **Mr. K. Narsimluchetty S/o** K. S. Chetty, K. Raju S/o K. Narsimluchetty, who are the owners of Land, acres 2.00 Sy.No... 403/13 (old) 129/76 (New) Banjara hills, Road No.12, Shaikpet Mandal, Ranga Reddy. District.

Any person or persons having any right, title or interest by way of Inheritance or claim against the said property should sent their claim in writing to the Under signed, along with documentary evidence in support of the above said claim with in (15) Fifteen Days of this paper publication of this notice failing which claim if any Shall be deemed to have been waived.

**PRADEEP KUMAR. K**
**ADVOCATE**
#PLOT NO 42, FLAT NO.309, C.S.R ESTATES, KOTHAPET, SAROORNAGAR, R.R.Dist
**MOB: 9966803866**
**Date: 09-04-2023**

# ఉప్పల్ సర్కిల్‌లో అధ్వాన్నంగా ఓపెన్ జిమ్స్ నిర్వహణ

## అర్భాటంగా జిమ్‌ల ఏర్పాటు : శిథిలావస్థకు చేరిన పరికరాలు



ఉప్పల్ స్టేడియంలో శిథిలావస్థలో తుప్పు పట్టిన ఓపెన్ జిమ్



రామంతాపూర్ చిన్న చెరువు వద్ద విరిగిపోయి అధ్వాన్నంగా తయారైన ఓపెన్ జిమ్ పరికరాలు దృశ్యం.

**ఉప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** గ్రేటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో యువతీ, యువకులు, వృద్ధులు, మహిళల శారీర కంగా, దారుఢ్యం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు తుప్పుపట్టిపోతున్నాయి. ఓపెన్ జిమ్ ఏర్పా టు చేసిన 6 నెలలకే పలు చోట్ల శిథిలావస్థకు చేరగా వీటి నిర్వహణ అధికారులు గాలికి వదిలివేశారు. ఉప్పల్ సర్కిల్ లో ఒక్కో డివిజన్‌లో రూ.పది లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు కాంట్రాక్టర్లకు కాసులు కురిపించగా, అధికారులు మొద్దు నిద్ర నటిస్తూ వీటిపై పట్టించుకో వడం లేదు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ సర్కిల్‌లో గత ఏడాది క్రితం ఒక్కో డివిజన్‌లో రూ.పది లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్,హబ్సిగూడ,చిలుకానగర్ డివిజన్‌లో ఒక్కొటి చొప్పున వీటిని ఏర్పాటు చేశారు. ఉప్పల్ మున్సిపల్ స్టేడియం, రామంతాపూర్ చిన్న చెరువు, హబ్సిగూడ వీర రాజిరెడ్డి పార్కు, ఉప్పల్ డివిజన్‌లో వీటిని ఏర్పాటు చేశారు. స్థానిక కమ్యూనిటిహాల్స్, పబ్లిక్ స్థలాల్లో వీటిని ఏర్పాటు చేయగా, వీటిని ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే శిథిలావస్థకు చేరి తప్పుపట్టిపోతున్నాయి. ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో పరికరాల బోల్టులు ఊడిపోయి పనికిరాకుండా పోతున్నాయి. ఉదయం, సాయంత్రం ఎంతో మంది చిన్నారులు, యువతీ, యువకులు వీటిని ఉపయో గించుకుంటుండగా నిర్వహణ సరిగ్గా లేకపోవడంపై తీవ్ర అంసతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రామంతాపూర్ చిన్న చెరువు వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలను కొద్ది రోజుల క్రితం ఒక కారు ఢీకొట్టింది. దీంతో కొన్ని పరికరాలు వంగిపోయాయి. మరికొన్ని ఊడిపో యాయి. వీటిని స్థానికంగా ఉంటున్న కొందరు విక్రయించినట్లు విమర్శలున్నాయి. అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని సిపిఎం నేత ఎర్రం శ్రీనివాస్ పేర్కొన్నారు. గత కౌన్సిల్ హయాంలో కూడా పలుచోట్ల కమ్యూనిటి హాల్స్‌లో జిమ్‌లు ఏర్పాటు చేయగా, చాలాచోట్ల పరికరాలు ఎన్ని ఉన్నాయో, ఎన్ని పోయాయో అధికారులకు తెలియ కుండా ఉంది. పరికరాల లెక్కలు కూడా అధికారులు వద్ద లేకపోవడం గమన్హారం.

**ఓపెన్ జిమ్‌ల నిర్వహణ పట్టని అధికారులు..!** ఉప్పల్ సర్కిల్‌లో ఓపెన్ జిమ్‌లతోపాటు, కమ్యూనిటిహాల్స్‌లో ఏర్పాటు చేసిన జిమ్‌ల నిర్వహణ అధి కారులకు పట్టడం లేదు. ఇంజనీరింగ్, స్పోర్ట్స్ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా పలు చోట్ల జిమ్‌ల గురించి ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఫిర్యాదులు వచ్చిన సమ యంలో హడావిడి చేయడం, తిరిగి వీటి గురించి పట్టించు కోకపోవడం పరి పాటిగా మారింది. జిమ్‌ల నిర్వహణపై నేరుగా కమిషనర్‌కు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని సిపిఎం నేత ఎర్రం శ్రీనివాస్ ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పేదల కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొల్పడమే కేసీఆర్ లక్ష్యం : రామారావు



ముస్లింలకు దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు

**కుషాయిగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదల కుటుంబాలలో పండగ వాతావరణాన్ని నింపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తెలం గాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ చేస్తున్న కృషి ప్రజలు మర్చిపోలేరని కాప్రా మాజీ కార్పొరేటర్, కుషాయిగూడ లయన్స్ ఆసుపత్రి చైర్మన్ కొత్త రామారావు పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ అనుపురంలోని జామై మజీద్ ఈ మహమ్మదీయ మసీదులో ఆయన స్థానిక కార్పొరేటర్ శిరీష రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తమ ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశం పెట్టి పేదల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహి పాల్‌రెడ్డి, రవిశంకర్ రెడ్డి, మసీదు కమిటీ అధ్యక్షుడు రియాజ్ మహమ్మద్ ఖాన్, ఎండి ఎక్బాల్, ఎండి సాధిక్, సయ్యద్ ఖదీర్, ఎండి సలీం ఖాన్, నబిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టుపాక ప్రభాకర్‌కు దళిత రత్న అవార్డు



ప్రభాకర్‌కు అవార్డును అందజేస్తున్న రమేష్‌కుమార్ మాదిగ

**మలక్‌పేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** ఎస్సీల సంక్షేమంకోసం ఎబిసిడి వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాల అభివృద్ధి కోసం కృషి చేసిన మూసారాం బాగ్‌కు చెందిన ఎమార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టుపాక ప్రభాకర్ మాదిగకు దళిత రత్న అవార్డును అందజేశారు. బాబు జగ్జీవన్‌రాం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ మేడి పాపయ్య మాదిగ, జంగ శ్రీనివాస్ మాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.ఎన్. రమేష్‌కుమార్ చేతులమీదుగా ప్రభాకర్‌కు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో చురుకుగా పాల్గొంటామని తెలిపారు.

## ధరణ్‌కుమార్‌ను అభినందించిన మైనంపల్లి



ధరణ్‌కుమార్‌ను అభినందిస్తున్న మైనంపల్లి

**నేరెడ్‌మెట్,ఏప్రిల్ 8 ప్రభాత వార్త :** మల్కాజి గిరిసర్కిల్ బిఆర్ఎస్ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి రొట్టెల ధరణ్ కు మార్‌ను దళితరత్న అవార్డు వరించింది. సర్కిల్ పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన అయనకు జగ్జీవన్ రామ్,అంబేద్కర్ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల కమిటి చైర్మన్లు మేడి పాపయ్య, జంగా శ్రీనివాస్ అధ్వర్యంలో దళితరత్న అవార్డును అందు కున్నారు. అనంతరం ధరణ్‌కుమార్ మాట్లాడుతూ తన ప్రాణం ఉన్నంత వరకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటానన్నారు. దళితుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి నిరంతరం పాటు పడతానన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ల శ్రీనివాస్, మంద భాస్కర్, సూర్యప్రతాప్, గోపిక్రిష్ణ, చంద్రకాంత్ కుమార్, బాలస్వామి, సురేష్, లక్ష్మణ్, రాజు, శ్రీనివాస్, శేఖర్, క్రిష్ణ పాల్గొన్నారు.

## దేశ ప్రజల సంక్షేమానికి ప్రధాని మోడి కృషి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** దేశ ప్రజల సంక్షేమానికి ప్రధాని మోడి ఎంతో కృషి చేస్తున్నారని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. నగరంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని మోడి బహిరంగ సభకు మూసారాంబాగ్‌నుండి కార్పొరేటర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలిని ప్రారంభించి నాయకులు, కార్యకర్తలతో తరలివెళ్లారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌర దేవేందర్, యాదగిరి సురేందర్, బొక్క మధుసూదన్‌రెడ్డి, భరత్, కొంగర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో కోనేరు ప్రారంభం

**సైదాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయఆవరణలో దాతల సహకారంతో దాదాపు రూ.25లక్షల వ్యయంతో ఆధునీకీకరించిన కోనేరు, కోనేరులో నూతనంగా నిర్మించిన ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని శనివార ం దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస శర్మ, దేవాలయ కమిటీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## పూలే ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్‌గా వంజరి ప్రవీణ్ కరిపే నియామకం

**కుషాయిగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కాప్రా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు, తెలంగాణ ఉద్యమ నేత వంజరి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, బిఆర్ఎస్‌పార్టీ మీర్‌పేట్ డివిజన్ మాజీ అధ్యక్షులు అయిన వంజరి ప్రవీణ్‌ను ప్రభుత్వం వైస్‌చైర్మన్‌గా నియమించింది. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం గత కొన్ని సంవత్సరాలుగా అహర్నిశలు కృషి చేయడంతో పాటు వంజర సంఘం సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తున్న టిఆర్ఎస్ ఉద్యమనేత ప్రవీణ్ సేవలను గుర్తించి ప్రభుత్వం పూలే జయంతి ఉత్సవాల ను ప్రభుత్వం అధికారికంగా నిర్వర్తించేందుకు ఏర్పాటు చేసిన పూలే ఉత్సవ కమిటీలో ఆయనకు వైస్‌చైర్మన్ పదవిదక్కింది. బీసీల ఐక్యతకోసం అణగారిన ప్రజలకోసం అనుక్షణం కృషి చేస్తున్న ప్రవీణ్‌లాంటి వారికి పదవి దక్కడం అభినందనీయమని ఉప్పల్ నియోజక వర్గ పరిధిలోని ప్రజలు కార్యకర్తలు నాయకులు పేర్కొంటున్నారు. తనపై నమ్మకంతో అందించిన పదవికి న్యాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి గృహ నిర్బంధం

**సరూర్‌నగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడి పర్యటన సంద ర్భంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, రేవంత్‌రెడ్డి టీం సభ్యుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డిని మీర్‌పేట్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. శనివారం ఉదయమే అల్మాస్‌గూడలోని రాఘ వేందర్‌రెడ్డి ఇంటికి వెళ్ళిన పోలీసులు ఆయనను గృహనిర్భంధం చేశారు. అదే విధంగా పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలను కూడా అరెస్టు చేశారు. అయితే అరెస్టులను రాఘవేందర్‌రెడ్డి ఖండించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలన చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

## ఐక్య ఉద్యమాలకు కృషి చేసిన కామ్రేడ్ మహ్మద్ గౌస్ మార్గదర్శకులు: పురుషోత్తం

**సరూర్‌నగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** కమ్యూనిస్టులు, ప్రజా సంఘాల ఐక్య ఉద్యమాలకు కృషి చేసిన స్వర్గీయ కామ్రేడ్ మహ్మద్ గౌస్ గొప్ప మార్గదర్శకు లని మార్కిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా-యునైటెడ్ (ఎంసిపిఐ-యు) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం అన్నారు. ఈ నెల 19న జరిగే అమరజీవి కామ్రేడ్ మహ్మద్‌గౌస్ స్థూపావిష్కరణకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆయన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కుర్మల్ గూడలోనున్న జిల్లా పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులు, పీడిత వర్గాల పక్షాన నిలబడి ఐక్య ఉద్యమాలు చేసి గౌస్ లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదని తెలిపారు. ఆయన స్మారకార్థం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరులో ఈ నెల 19న జరిగే స్థూపావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన వామపక్షాలు, ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.సంధ్యారాణి, ఉపాధ్యక్షురాలు స్వరూప, బాలపూర్ మండల ఎంసిపిఐయు కార్యదర్శి కృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 144 సెక్షన్ అమలులో ఉన్నందున సభలు, సమావేశాలకు అనుమతి లేదు

**హయత్‌నగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** ఎస్సై, పదవ తరగతి పరీక్షలు కొనసా గుతున్న నేపథ్యంలో రాచకొండకమిషనరేట్‌వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందని దీనికారణంగా కమిషనరేట్ పరిధిలో ఎలాంటి సభలు, సమావేశాలకు అనుమతులు లేవని హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామపరిధి పాపయ్యగూడ సమీపంలో సీపీఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసిన ప్రాంతానికి శనివారం సాయంత్రం పార్టీ జాతీయ నాయకులు రాజ వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కాలనీ పక్కనే ఉన్న పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్సై పరీక్షలు కొనసాగుతున్నాయని 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు సమూహాలుగా ఉండరాదని ఇన్‌స్పెక్టర్ కాలనీవాసులకు సూచించారు. ఈ క్రమంలో పార్టీ స్థానిక నాయకులు ముత్యాల యాదిరెడ్డి, సామిడి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్‌లు అక్కడకు రావడంతో ఇన్‌స్పెక్టర్ వారితో మాట్లాడారు. సమావేశం ఏర్పాటుకు అనుమ తి లేదని ఎట్టిపరిస్థితుల్లో కాలనీవాసులు ఎవరికి వారు వెళ్లిపోవాలని సూచిం చారు. అయితే తమ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్న అనుమానంతో గుడిసెవాసులు పోలీసుల వెంటే తిరిగారు. యాదిరెడ్డి, ఇతర నాయకులు గుడిసెవాసులకు నచ్చచెప్పి అక్కడినుంచి పంపించి వేయడంతో పరిస్థితి సద్దుమణిగింది.

## రామాలయంలో ఈటల ప్రత్యేక పూజలు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** చైతన్యపురిలోని రామాలయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఈటలకు ఆశీర్వచనం చేశారు. కార్పొరేటర్ రంగ నరసింహగుప్తా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు రుద్రాల శంకర్, వినోద్‌కుమార్, హరిబాబు తదితరులు ఈటలను శాలువాతో సత్కరించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో నిరు పేదలకు లబ్ది : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



లబ్దిదారునికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో మంది నిరుపేదలకు లబ్ధి చేపడుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ వెంకటరమణకాలనీకి చెందిన జరీనా కడుపునొప్పి సమస్యలతో ఆసుపత్రిలో చేరి ఆర్థికస్థితులు బాగలేక ఎమ్మెల్యేను సంప్రదించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఎల్‌వోసి ద్వారా ముఖ్య మంత్రి సహాయనిధినుంచి రూ.2.50 లక్షలు మంజూరు చేయించిన చెక్కును శనివారం కుటుంబ సబ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి దోహదపడు తుందని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, జంగీర్‌బాబుగౌడ్, అంజనేయులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమానికి కృషి:బట్టు రామకృష్ణ



రామకృష్ణకు అవార్డును అందజేస్తున్న దృశ్యం

**మలక్‌పేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** దళితులకు ఎల్లవేళలా అందుబాటు లో ఉండి వారి సంక్షేమా నికి కృషి చేస్తామని మలక్‌పేట నియోజకవర్గ ఎమార్పీఎస్ రాష్ట్ర ఇంఛార్జి బట్టు రామకృష్ణ పేర్కొన్నారు. బాబు జగ్జీ వన్‌రాం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నగరం లో జరిగిన కార్యక్రమం లో ఉత్సవాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి పాపయ్య మాదిగ, బట్టు దాసురావులు దళిత రత్న అవార్డును బట్టు రామ కృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత అవార్డు ను తనకు అందజేయడం సంతోషంగా ఉందని తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. మాదిగల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## ఎస్ఐ, టెన్త్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన రాచకొండ కమిషనర్



పరీక్షా కేంద్రాలను సందర్శించిన రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్

**సరూర్‌నగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మీర్‌పేట్ టికెఆర్ కాలేజీలో శనివారం ఏర్పాటైన ఎస్ఐ రాత పరీక్ష కేంద్రాన్ని అదే విధంగా జిల్లెలగూడలోని చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ, వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డితో కలిసి ఆయన పరీక్షా కేం ద్రాలను సందరి ్శంచారు. ఈ సందర్భంగా కమిషనర్ బందోబస్తును పరిశీలిం చారు. ఈ సందర్భంగా బందోబస్తులో ఉన్న మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డికి సూచనలు చేశారు.

## కెసిఆర్‌తోనే ప్రజలకు మేలు జరుగుతుంది : నెల్లూరు జిల్లా బిఆర్ఎస్ ఇంఛార్జి షర్మిల

**కుషాయిగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ జాతీయ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారానే దేశప్రజలకు మేలు జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ నెల్లూరు జిల్లా ఇన్చార్జి, ప్రముఖ సంఘ సేవకురాలు, విరామ ఉపాధ్యాయురాలు డాక్టర్ షర్మిల సంపత్ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ క్రిస్టియన్ వర్గాల విద్యార్థుల కోసం ఆమె రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ స్థాపించిన కేసీఆర్ వెన్నంటి ఉండి జాతీయస్థాయిలో ప్రభు త్వాన్ని ఏర్పాటు చేసే వరకు కృషి చేస్తానన్నారు. గత 35 సంవత్సరాలుగా అణగారిన ప్రజల కోసం పేద విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న తన సేవలను గుర్తించి జాతీయ పార్టీలో తనకు నెల్లూరు ఇన్చార్జిగా ఇచ్చిన బాధ్యతను సమృద్ధిగా నెరవేర్చడానికి కృషి చేస్తున్నానన్నారు. ఈస్టర్ సంద ర్భంగా హైదరాబాద్ ఏఎస్ రావు నగర్ ప్రజలకు ఆమె క్రిస్టియన్ మైనార్టీలకు అండగా ఉంటానని తెలిపారు.

## మల్కాజ్‌గిరి మజీద్‌లో రంజాన్ గిఫ్ట్‌ల పంపిణీ

**మల్కాజ్‌గిరి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి మజీద్‌లో రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లను కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సబ్యులు ప్రసిడెంట్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ జాకిర్, గౌస్, అల్తాఫ్, షబ్బీర్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు..

## ఫరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు తరలిన బిజెపి నాయకులు



మోడి సభకు బయలుదేరుతున్న పసునూరి బిక్షపతిచారి తదితరులు



సభకు తరలి వెళ్తున్న కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్



మంజులా జంగారెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్తున్న బిజెపి నాయకులు



మోడీ సభకు తరలి వెళ్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు



కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్తున్న బిజెపి నాయకులు



బహిరంగ సభకు తరలివెళ్తున్న కార్పొరేటర్ కొత్త కాపు అరుణ



ప్రధాని మోది సభకు తరలివెళుతున్న బిజెపి నాయకులు



బహిరంగ సభకు తరలివెళ్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత

**సరూర్‌నగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** సికింద్రాబ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రధాని నరేంద్రమోడి బహిరంగ సభకు మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లనుండి పెద్దఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛారి ్జ, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో అదే విధంగా రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మోడి సభకు తరలివెళ్ళారు. మీర్‌పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్ నుండి కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి ఆధ్వర్యంలో మోడి సభకు తరలివెళ్ళడా నికి ఏర్పాటు చేసిన బస్సును పార్టీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహులు జెండా ఊపి ప్రారంభించారు.

**జక్కిడి మంజులా జంగారెడ్డి ఆధ్వర్యంలో...** బడంగ్‌పేట్ కార్పొరేషన్ 26వ డివిజన్ తిరుమలనగర్ నుండి బిజెపి ఇంఛార్జి జక్కిడి మంజులా జంగారెడ్డి ఆధ్వర్యంలో మోడి సభకు తరలివెళ్ళారు. పార్టీకి చెందిన శివరాంరెడ్డి, జంగా చారి,రాంబాబు, వనం శ్రీనివాసులు, యాదగిరిచారి, యాదయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్, గోవర్ధన్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, కొండల్‌రెడ్డి, రాజు, బాలరాజ్ తదితరులు సభకు తరలివెళ్ళారు.

**వనస్థలిపురం, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్రంలో రూ. 11 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ - తిరుపతికి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభో త్సవం, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ నుండి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సబ్యులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, శక్తికేంద్రం ఇంఛార్జిలు, నాయకులు, కార్యకర్తలు కలిసి వెళ్లారు.

**ఎల్.బి.నగర్, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్లో నిర్వహి స్తున్న ప్రధాని మోడీ బహిరంగ సభకు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణకు రూ.11,355 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభించను న్న మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్రమోడీ రాష్టానికి అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వస్తే చేతగాని రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు లేకుండా నిరసన తెలపడం సిగ్గుమాలిన చర్య అన్నారు. టీఆర్ఎస్ నాయకులకు కావలసింది రాష్ట్ర అభివృద్దా, రాజకీయ కుట్రలా అని ప్రశ్నించారు.

**మోడీ సభకు తరలిన సరూర్‌నగర్ నాయకులు...** ప్రధాని మోడీ నాయక త్వంలో కోట్లాది రూపాయలతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టార ని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి పేర్కొన్నారు సికింద్రా బాద్ ఫరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభకు శనివారం శ్రీవాణి నాయకత్వంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న మోడీ నాయకత్వమే దేశానికి శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్ర మంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఆరుట్ల సురేష్‌కుమార్, ఆకుల అంజన్‌కుమార్, రాజు బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్లో జరిగే భారీ బహిరంగ సభకు డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని వేలకోట్ల రూపాయలు కేటాయించడం అభినందనీయమన్నారు.

**తార్నాక, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోది సభకు తార్నాక డివిజన్ నుంచి మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యదర్శి వీరన్న, రాము వర్మ, ప్రకాష్ గౌడ్, యువమోర్చ అద్యక్షులు ఉపేందర్ యాదవ్, సత్యవతి, పోచయ్య యాదవ్, ఆకుల శ్రీనివాస్, అనూష, కిరణ్ గౌడ్, టెంపుల్ సాయి, రాజేష్,కృష్ణ, నరహరి, కౌశిక్, భార్గవ్, తరుణ్ తదితరు పాల్గొన్నారు.

**నాచారం నుంచి పేరేడ్‌గ్రౌండ్ సభకు....** పేరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రధాని నరేంద్రమోది సభకు నాచారం నుంచి భారి ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మేడ్చెల్ జిల్లా బిజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, రాజిరెడ్డి,యోగేశ్వర్ రెడ్డి, మోర నర్సింహ్మారెడ్డి, క్రాంతి కుమార్, ఉదయ్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

**సైదాబాద్, ప్రభాతవార్త:** పరేడ్ గ్రౌండ్స్ జరిగిన ప్రధాని నరేంద్రమోడి బహిరంగ సభకు సైదాబాద్, ఐఎస్ సదన్ డివిజన్‌ల కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, జంగం శ్వేత మధుకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆయా డివిజన్‌ల నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నియంతృత్వ పాలనతో విసిగి పోయిన తెలంగాణా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.